క్లుప్తంగా

తెలుగు వెలుగుల ఉగాది


నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం) : క్రోధి నామ సంవత్సర ఉగాది ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను తీసుకురావాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆయన సోమవారం ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట టౌన్ : క్రోధి నామ సంవత్సర ఉగాది తెలుగు ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు పూయించాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆకాంక్షించారు. ఆయన సోమవారం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంవత్సరాదిన ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో నడవాలన్నారు. తెలుగు సంవత్సరాదిని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



ఓజిలి: విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకం కింద పౌష్టికాహారం అందిస్తున్నామని ఎంఈవో శైలజ తెలిపారు. ఆమె సోమవారం కురుగొండ మెయిన్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. భోజనాన్ని ముందుగా ఉపాధ్యాయులు పరిశీలించి విద్యార్థులకు వడ్డించాలన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులను పరిశీలించారు. హెచ్‌ఎం ఐవీ రమణయ్య, ఉపాధ్యాయులు హరిబాబు, సుమ పాల్గొన్నారు.

ఆక్రమణ భూముల్లో హెచ్చరిక బోర్డులు

పెళ్లకూరు: మండలంలోని తాళ్వాయిపాడు గ్రామం, స్వర్ణముఖి నదీ తీరాన కొంతమంది ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారు. వాటిని సోమవారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. గ్రామంలోని సర్వే నంబరు 74/3లో 11 సెంట్లు, 74/22లో 5 సెంట్లు, 74/21లో 3 సెంట్ల భూమిని నాయుడుపేటకు చెందిన టీడీపీ నాయకుడు ఆక్రమించుకుని వెంచర్‌కు రోడ్డు ఏర్పాటు చేసుకున్నాడు. గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆ భూములను సర్వే చేసిన రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. త్వరలో సీలింగ్ భూములను స్వాధీనం చేసుకుంటామని తహసీల్దార్ ప్రసాద్‌రావు తెలిపారు. ఆర్‌ఐ సంతోషిణిభాయి, వీఆర్వో కళ్యాణి, సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్‌ఏ పుట్టమ్మ పాల్గొన్నారు.

రోడ్డు పనుల అడ్డగింత


రోడ్డు పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

చిల్లకూరు : తీర ప్రాంతంలోని వరగలి సమీపంలో జరుగుతున్న సాగరమాల రోడ్డు పనులను సోమవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. నారికేళ్లపల్లి నుంచి తూర్పుకనుపూరు వరకు చేపట్టిన రోడ్డు పనులకు ఇప్పటికే భూ సేకరణ చేపట్టారు. కొంతమంది రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో వరగలికి చెందిన సుమారు 70 మంది రైతులు పనులను అడ్డుకుని నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ మోమిడి రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 714 నుంచి సర్వే నంబర్ 719 వరకు సుమారు 300 ఎకరాల భూమి ఉందన్నారు. ఆ భూమిలో గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉమ్మడి వ్యవసాయం కింద జామాయిల్ తోటలు పెంచుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో భూమిని రోడ్డుకు తీసుకున్నట్టు తెలిపారు. పరిహారం ఇవ్వకుండానే కాంట్రాక్టర్ రాత్రికి రాత్రి 15 ఎకరాల్లో ఉన్న 18 ఏళ్ల నాటి జామాయిల్ చెట్లను నరికేసి చదును చేసి రోడ్డు పనులు చేపట్టారని తెలిపారు. సమాచారం అందుకున్న వీఆర్వో మునిబాబు అక్కడికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. పరిహారం విషయం తేల్చే వరకు పనులు చేయవద్దని కాంట్రాక్టర్‌కు వీఆర్వో సూచించారు. దీంతో గ్రామస్తులు వెనుదిరిగారు.

కూలీలపై తేనెటీగల దాడి

సైదాపురం:మండలంలోని మొలకలపూండ్లలో సోమవారం ఉపాధి కూలీలపై తేనెటీగలు దాడి చేశాయి. ముగ్గురు తీవ్రంగాను, 57 మంది స్వల్పంగా గాయపడ్డారు. సైదాపురం పంచాయతీ మొలకలపూండ్లలో సోమవారం 60 మంది కూలీలు వరవ కాలువ పనులు చేస్తున్నారు. కాలువ వద్ద ఉన్న పుట్ట తేనెటీగలు ఒక్కసారిగా దాడిచేశాయి. కూకటి వెంకటసుబ్బయ్య, జయరామయ్య, సరుపూరు రాజమ్మపై తీవ్రంగా గాయపడ్డారు. మిగిలిన 57 మంది కూలీలపైనా దాడి చేశాయి. వారు అక్కడి నుంచి పరుగులు తీశారు.

నమ్మకానికి, నమ్మక ద్రోహానికి మధ్యే ఎన్నికలు

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్
- జగనన్నను గెలిపించుకోవడమే మా అజెండా
- నమ్మక ద్రోహులకు బుద్ధి చెప్పండి


ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : గూడూరులో నమ్మకానికి, నమ్మక ద్రోహానికి మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. ఆయన సోమవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు యద్దల నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో గూడూరు రూరల్ పరిధిలోని పురిటిపాళెం, పోటుపాళెం, నెల్లటూరు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయనకు ప్రతి గ్రామంలోనూ మహిళలు అపూర్వ స్వాగతం పలికి హారతిపట్టారు. ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడమే తమ అజెండా అని తెలిపారు. ఈ క్రమంలోనే అందరినీ కలుపుకుని పార్టీకి విజయం చేకూర్చేలా ప్రచారం చేస్తున్నట్టు వివరించారు. గూడూరు నియోజకవర్గంలో రెండు పర్యాయాలు వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా గెలిచిన వారు నమ్మకద్రోహం చేసి సీఎం జగనన్నతోపాటు గూడూరు ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేశారని దుయ్యబట్టారు. తమ నాయకుడు ప్రజలకు ఎన్నో మంచి పనులు చేశారని వివరించారు.

విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు

విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చారని తెలిపారు. విద్యాకానుక, జగనన్న అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద తదితర పథకాలు పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నట్టు తెలిపారు. అలాగే పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటుచేశారని గుర్తు చేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కింద వైద్యులు ఇంటి వద్దకే వచ్చి వైద్యం అందించేలా చేశారని వివరించారు. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షల వరకు పెంచినట్టు తెలిపారు. రాష్ట్రంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం చేయించుకునే అవకాశాన్ని సీఎం జగనన్న కల్పించారని తెలిపారు. «మీకు మంచి జరిగి ఉంటేనే మళ్లీ మాకు ఓటు వేయండి» అని చెప్పే ముఖ్యమంత్రి ఇప్పటి వరకూ ఎవరూ లేరని పేర్కొన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని, అభివృద్ధిని గుర్తించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నిరంతరం అందుబాటు ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లు విజయకుమార్‌రెడ్డి, ఎంపీపీ బూదూరు గురవయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాసులురెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, 24 సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులురెడ్డి, జగనన్న సేవా సమితి అధ్యక్షుడు ఊటుకూరు మహేంద్రరెడ్డి, బాబురెడ్డి, యల్లా శ్రీనివాసులురెడ్డి, పణీంద్రరెడ్డి, దయాకర్, చంద్రమోహన్, దయాకర్ యాదవ్, సాయియాదవ్, కందలి, కుందకూరు సర్పంచులు బల్లి వెంకటేశ్వర్లు, వెంకటరమణారెడ్డి, తాళ్ళూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతి బాధాకరం


విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య


అన్నంరెడ్డి సుజాతమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట టౌన్ : విద్యార్థి భావేష్ అకాల మృతి బాధాకరమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన సోమవారం విన్నమాలకు చేరుకుని విద్యార్థి తల్లిదండ్రులు కె.వెంకటయ్య, సుభాషిణిని పరామర్శించారు. తమ కుమారుడిని కష్టపడి చదివించుకుంటున్నామని, ఎవరితోను గొడవలకు పోయేవాడు కాదని వారు వాపోయారు. ఏమి జరిగిందో కాని తమ కుమారుడిని గుర్తు తెలియని వ్యక్తులు కిరాతకంగా దాడి చేసి హత్య చేశారని కన్నీరుమున్నీరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భావేష్ మృతికి కారకులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకునేలా జిల్లా ఎస్పీని కోరతామని తెలిపారు. నాయకులు వేణుంబాక లక్ష్మీ నారాయణ రెడ్డి, కలికి మాధవరెడ్డి, రాయపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పెళ్లకూరు: వైఎస్సార్ సీపీ నేత అన్నంరెడ్డి సురేష్‌రెడ్డిని సోమవారం సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. సురేష్‌రెడ్డి తల్లి అన్నంరెడ్డి సుజాతమ్మ(85) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కలవకూరుకు వెళ్లి సుజాతమ్మ భౌతికదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దాల సోమశేఖర్‌రెడ్డి, నాయకులు గురవయ్య, వెంకటయ్య ఉన్నారు.

మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతు ఇద్దాం


బాలాయపల్లిలో ప్రచారం చేస్తున్న రావి దేవికాచౌదరి

బాలాయపల్లి (డక్కిలి): అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని చేరువ చేసిన ప్రభుత్వానికి ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి రావి దేవికాచౌదరి కోరారు. ఆమె సోమవారం బాలాయపల్లి, రామాపురం, చుట్టి, యాచవరంలో ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు.

పేదల ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి


జంగాలపల్లిలో ప్రచారం చేస్తున్న కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి

వెంకటగిరి రూరల్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేశారని, అవి ఇలానే కొనసాగాలంటే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి కోరారు. ఆయన సోమవారం జంగాలపల్లి పంచాయతీలో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన మంచి పనులను వివరించారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, సర్పంచ్ పాలూరు ప్రమీల, మనోహర్, దొరస్వామి, రవి, వెంకటస్వామిరెడ్డి, సాయిరాంరెడ్డి, రాజారెడ్డి, భాస్కర్, సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

అసత్యాలతో బురదజల్లే ప్రయత్నం


వాహనంపై ఉన్న బొమ్మలపై అంటించిన స్టిక్కర్

గూడూరు రూరల్ : ఎన్నికల కమిషన్‌ను తప్పుదోవ పట్టిస్తూ పచ్చ పత్రికలు అసత్యాలను ప్రచురిస్తున్నాయని అధికారులు వాపోతున్నారు. గూడూరు నియోజకవర్గంలో ఆదివారం బియ్యం పంపిణీ చేసే 'ఎండీయూ వాహనాలకు జగన్ బొమ్మ తొలగడెందుకు చెప్మా' అన్న కథనాన్ని ప్రచురించడంపై అధికారులు మండి పడుతున్నారు. గూడూరు మండలంలోని పారిచెర్లలో రేషన్ కార్డుదారులకు ఈ నెలలో ఇప్పటి వరకు బియ్యం పంపిణీ చేయలేదు. అయినప్పటికీ పచ్చ పత్రికలు పాత ఫొటోతో కథనాన్ని ప్రచురించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానిక వీఆర్వో చెంచయ్య మాట్లాడుతూ పారిచెర్లలో ఈ నెలలో ఇంకా బియ్యం పంపిణీని మొదలు పెట్టలేదన్నారు. అలాగే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పుడే ఆ గ్రామంలో బియ్యం పంపిణీ చేసే వాహనానికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఫొటో కనిపించకుండా స్టిక్కర్లు అంటించామన్నారు. ఇలా అసత్యాలతో తప్పుదోవ పట్టించడం ఎంత వరకు సబబని ప్రజలు అంటున్నారు.

ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు


డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

నాయుడుపేట టౌన్ : ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాయుడుపేట డీఎస్పీ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఆయన సోమవారం నాయుడుపేట పోలీస్ డివిజన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఉద్యోగులు ఎన్నికల నియమావళి పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. ర్యాలీలు, ఊరేగింపులు, సమావేశాల నిర్వహణకు రిటర్నింగ్ అధికారి అనుమతి తీసుకోవాలన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో 304 పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతోపాటు ఏఆర్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టినట్టు పేర్కొన్నారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్లపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్టు వెల్లడించారు. ఓటర్లకు నగదు, బహుమతుల పంపిణీ తదితరాలపై 94910 86024కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన తడ సమీపంలో ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు, డివిజన్ సరిహద్దు ప్రాంతాలైన పెళ్లకూరు మండలం చెంబేడు, ఓజిలి మండలం రాజుపాళెం గ్రామాల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. అధిక మొత్తంలో నగదు తరలించే వ్యాపారులు సరైన పత్రాలు దగ్గర వుంచుకోవాలన్నారు. లేని చో ఆ నగదును సీజ్‌చేసి కేసు నమోదు చేస్తామన్నారు.

సంక్షేమానికి చిరునామా సీఎం జగన్


కొత్తపాలెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

బాలాయపల్లి (డక్కిలి): సంక్షేమానికి చిరునామా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం పిగిలాం కొత్తపాళెం, పాకపూడి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా అన్నారు. వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా బలపడ్డారని పేర్కొన్నారు. జరిగిన మంచిని గుర్తుంచుకుని ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కె.రామ తులసి, ఎం.వెంకటేశ్వర్లు, గోపాల్ యాదవ్, మస్తాన్ నాయుడు, వెంకటరమణారెడ్డి, రంగనాథం, రాంబాబునాయుడు, జి.రామ్మూర్తి, సముద్రాల శంకరయ్య నాయుడు, ముని వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ వెళ్లి పథకాలను వివరించాలి


సచివాలయాల కన్వీనర్లతో విజయమోహన్‌రెడ్డి

చిల్లకూరు : సచివాలయాల కన్వీనర్లు తమ పరిధిలోని ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించేలా చూడాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చేవూరు విజయమోహన్‌రెడ్డి సూచించారు. ఆయన సోమవారం గూడూరులోని పార్టీ కార్యాలయంలో చిల్లకూరు మండలంలోని సచివాలయాల కన్వీనర్లతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మండల జేసీఎస్ కన్వీనర్ వెదనపర్తి, మనోజ్‌కుమార్‌రెడ్డి, కార్యాలయ ఇన్‌చార్జ్ కాంద్ర నారాయణరెడ్డి, కనపర్తి దిలీప్‌రెడ్డి, చిట్టేటి నారాయణ, నాగిశెట్టి శారదమ్మ, పాలూరు, మాధవి, గిద్దలూరు సుమలత, యుల్లంటి సనత్‌కుమార్‌రెడ్డి, వేణురెడ్డి పాల్గొన్నారు.

ప్రాణం తీసిన ఈత సరదా


అఖిల్‌రాజ్ (ఫైల్)

నాయుడుపేట టౌన్: ఈత సరదా ఓ విద్యార్థిని బలితీసుకుంది. పోలీసుల కథనం.. పట్టణంలోని లోతువానిగుంటలో ఉంటున్న గుణమధు, సుభాషి బీ దంపతుల కుమారుడు అఖిల్‌రాజ్(17) విద్యానగర్‌లోని కళాశాలలో పాలిటెక్నిక్ వ్యవసాయ విభాగంలో ద్వితీయ ఏడాది చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం కాలనీకి చెందిన 9 మంది యువకులతో కలిసి ఎల్‌ఏ సాగరం సమీపంలోని స్వర్ణముఖి నది వద్దకు ఈతకు వెళ్లాడు. అఖిల్‌రాజ్ నదిలో లోతు ఉండదని భావించి కొంత దూరం వెళ్లాడు. అక్కడ ఊబిలో కూరుకుపోయి ఊపిరాడక మృతిచెందాడు. నాయుడుపేట అర్బన్ సీఐ శ్రీనివాసరెడ్డి, అగ్నిమాపకశాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

నేడు చెంగాళమ్మ ఆలయంలో ఉగాది వేడుకలు

సూళ్లూరుపేట : పట్టణంలోని కాళంగి నదీతీరాన వెలసిన చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో మంగళవారం క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటలకు కలశస్థాపన, 10.30 గంటలకు లక్ష కుంకుమార్చన చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా మాగుంట పార్వతమ్మ సుబ్బరామిరెడ్డి, మాగుంట స్నేహలత సుధాకర్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి–గీతాలత వ్యవహరించనున్నారు. చెన్నూరి రాంబాబు–సత్యకుమారి చందనాలంకరణ ఉభయకర్తలుగా, ఆర్ 9000 టెక్స్‌టైల్స్ అండ్ గార్మెంట్స్ వారు పుష్పాలంకరణ ఉభయకర్తలుగా, చిట్టేటి పెరుమాళ్లు–గోవిందమ్మ దంపతులు లక్ష కుంకుమార్చన పూజా ద్రవ్యాలకు ఉభయకర్తలుగా, దేవారెడ్డి మునికృష్ణారెడ్డి–రాజేశ్వరి దంపతులు అన్నదానం దాతలుగా వ్యవహరిస్తున్నారు.

ఆదర్శపాఠశాలలో ఉగాది సంబరాలు

దొరవారిసత్రం : మావిళ్లపాడు గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం ముందస్తు ఉగాది సంబరాలు నిర్వహించారు. తొలుత విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. ప్రిన్సిపాల్ సుమలత, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

గూడూరు రూరల్ : ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు వేయాలని స్వీప్ గూడూరు నియోజకవర్గ నోడల్ అధికారి, ఎంఈవో–2 కాంచన పిలుపునిచ్చారు. స్వీప్ ఆధ్వర్యంలో సోమవారం స్వర్ణాంధ్ర భారతి జూనియర్, డిగ్రీ కళాశాలలో ఓటు ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం రూరల్ పరిధిలోని విందూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటుతో తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకోవచ్చన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగేలా యువత నడుంబిగించాలని, ఓటు ఆవశ్యకతను కుటుంబ సభ్యులు, బంధువులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట నాగమల్లి కార్జునరావు, స్వీప్ మాస్టర్ ట్రైనర్స్ మురళి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన నేతల వేధింపులతో వలంటీర్ల రాజీనామా


దొరవారిసత్రం ఎంపీడీవో కార్యాలయ ఏవో రఘురామయ్యకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న గ్రామ వలంటీర్లు

గూడూరు రూరల్ : టీడీపీ, జనసేన నేతలు చేస్తున్న ఆరోపణలకు మనస్తాపం చెంది సోమవారం వెందోడు గ్రామానికి చెందిన ఐదుగురు వలంటీర్లు రాజీనామా చేశారు. వారు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ మురళీకృష్ణకు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ఇంటి వద్దే ప్రభుత్వ సేవలను అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయం, వలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చారని గుర్తు చేశారు. తాము గౌరవ వేతనంతో ప్రజలకు సేవ చేస్తున్నామని, తమపై టీడీపీ, జనసేన పార్టీల నాయకులు దూషించడంతోపాటు వైఎస్సార్ సీపీ కార్యకర్తలుగా పేర్కొనడం బాధేసిందన్నారు. తమ సేవలను సైతం కించపరిచేలా వారు మాట్లాడడం సరికాదన్నారు. అందుకే తాము రాజీనామాలు చేస్తున్నట్టు తెలిపారు.

దొరవారిసత్రంలో 16 మంది..:

దొరవారిసత్రం: మండలంలోని ఏకొల్లు గ్రామ సచివాలయం పరిధిలోని 16 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో కార్యాలయ ఏవో రఘురామయ్యకు అందజేశారు. వారు మాట్లాడుతూ గౌరవ వేతనంతో ప్రజలకు ఎంతో సేవలు అందిస్తున్న తమపై టీడీపీ, జనసేన నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని వాపోయారు. కరోనా సమయంలో కుటుంబ సభ్యులు, బంధువులు కూడా పట్టించుకోకపోయినా రోగులకు తాము ప్రాణాలకు తెగించి సేవలు అందించామని గుర్తు చేశారు. అన్ని పథకాలతోపాటు ప్రజలకు అవసరమైన ప్రతి సేవనూ తాము అందిస్తున్నామని వివరించారు. తమ సేవలను కించపరుస్తూ టీడీపీ, జనసేన నాయకులు మాట్లాడడం సరికాదన్నారు. అందుకే తాము రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు.

తడలో 12 మంది.. :

తడ: ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న తమపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన నాయకులు చేస్తున్న వ్యాఖ్యలకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్టు వలంటీర్లు తెలిపారు. కొండూరు పంచాయతీలో ఉన్న 14 మందిలో 12 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా పత్రాలను ఎంపీడీవో కార్యాలయ ఏవో మురళీమోహన్‌కు అందజేశారు. మిగిన ఇద్దరు బయటి ప్రాంతంలో ఉన్నారని, వారు వచ్చిన వెంటనే రాజీనామాలు చేస్తారని వలంటీర్లు తెలిపారు.

డక్కిలిలో నలుగురు..

డక్కిలి : టీడీపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలకు మనస్తాపం చెంది డక్కిలి సచివాలయం పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లు జి.మునికృష్ణారెడ్డి, ఎస్.ప్రసన్నకుమార్, జి.వెంకయ్యబాబు, పి.సుగుణమ్మ సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ అనురాధ, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్‌కు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో ఎంతో కృషి చేశామన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించామని, తమపై టీడీపీ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేయడం బాధేసిందన్నారు. తమను కించపరుస్తూ మాట్లాడుతున్న టీడీపీ, జనసేన నాయకులు కరోనా సమయం రెండేళ్లు ఏమయ్యారని ప్రశ్నించారు. తమపై నిందలు మోపిన వారికి వ్యతిరేకంగా ఎన్నికల్లో పనిచేసి సత్తా చూపుతామని హెచ్చరించారు.


గూడూరు : రాజీనామా పత్రాలను సూపరింటెండెంట్‌కు అందజేస్తున్న వెందోడు గ్రామానికి చెందిన వలంటీర్లు


తడ: ఎంపీడీవో కార్యాలయ ఏవోకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న కొండూరుకు చెందిన వలంటీర్లు


డక్కిలి: రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయము: 2వ అంతస్తు, [illegible], నెల్లూరు-524003

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నుండి బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 25.04.2024 గురువారం మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. [illegible]

క్ర.సం.	ఖాతా నెం.	ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా	నికర బరువు
		వెంకటగిరి బ్రాంచ్-1	
1	758506540011556	శ్రీ [illegible], వెంకటగిరి.	11.3 గ్రా॥
2	758506540011557	శ్రీ [illegible], వెంకటగిరి.	19.8 గ్రా॥
	758506540011558		13.1 గ్రా॥
		[illegible] బ్రాంచ్	
1	070116540008153	శ్రీ [illegible]	24.0 గ్రా॥

తేది: 08.04.2024 సం/- [illegible]